



## ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత : వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, జనవరి 25, ప్రభాతవార్త** విదేశీ పాలన నుంచి స్వతంత్ర పాలన దిశగా సాగిన పోరాట ఫలితమే గణతంత్ర రాజ్య స్థాపన అని, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన మహా నాయకుల త్యాగాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించినా జనవరి 26, 1950 వరకు బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టాల ద్వారానే పరిపాలన సాగేదన్నారు. భారత పౌరులందరు స్వరాజ్య ఫలాలు పొంది అందరికి సమ న్యాయం జరిగే దిశగా రూపొందించిన రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చిన సందర్భంగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించుకున్నట్లు తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి బద్ధులై ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నందుకు గర్వపడాలన్నారు. గణతంత్ర దేశంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

## మంత్రి డోలాను కలిసిన మాలేపాటి



**దగదర్తి, జనవరి 25, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు శనివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని శనివారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. దగదర్తి మండల అభివృద్ధి గురించి మాట్లాడారు. వీరితో పాటు దగదర్తి మండల తెలుగుదేశంపార్టీ నాయకులు మాలేపాటి భాను వెంకారెడ్డి, ప్రవీణ్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైన ఆయుధం

### జిల్లా ఎస్పీ జీ.కృష్ణ కాంత్



**నెల్లూరు క్రైమ్, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన ఆయుధం అని జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించి, ఓటు యొక్క ప్రాముఖ్యతను ఎస్పీ వివరించారు. ఓటు హక్కు వినియోగంపై సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తమతో పాటు కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులు, స్థానికులకు చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలోనూ పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలచే ప్రతిజ్ఞ నిర్వహించారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, అడిషనల్ యస్పి (ఏఆర్) మునిరాజ, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, డిఎస్పి (ఏఆర్) చంద్రమోహన్, ఏఓ చంద్రమోళి, ఎస్‌బి సిఐలు, ఆర్ఐలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హై కోర్ట్ తీర్పుతో అధర్మం పై ధర్మం సాధించింది



**నెల్లూరు రూరల్, జనవరి 25, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైసీపీ మహిళా నేత మల్లి నిర్మల కలిసి అభినందనలు తెలియజేశారు. నెల్లూరు రెడ్‌క్రాస్ విషయంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజయం సాధించడం. అధర్మంపై ధర్మం గెలవడమేనని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్‌కు రాజకీయాలు ఆపాదించి.. నిజాయితీగా, నిస్వార్థంగా సేవ చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డిని రెడ్ క్రాస్ నుంచి దూరం చేయడం.. ఎవరికీ సాధ్యం కాదన్నారు. రెడ్ క్రాస్‌ను రాజకీయాల్లోకి లాగిన వారి.. నీచ సంస్కృతి నెల్లూరు జిల్లా ప్రజలందరికీ తెలిసిందన్నారు. భవిష్యత్తులో వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె పేర్కొన్నారు.

## 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు




**నెల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త, కలెక్టరేట్** నెల్లూరు జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలం దించినందుకు గానూ నెల్లూరు తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ వి.కె. శీనానాయక్ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన శీనానాయక్ ఓటింగ్ శాతం పెంచేందుకు విశేషంగా కృషి చేసినందుకు, సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు గానూ రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. అలాగే రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ ఓఎస్డీగా పనిచేస్తున్న గోళ్ల వెంకటేశ్వర్లు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట రిటర్నింగ్ అధికారిగా ఉత్తమ సేవలందించినందుకు చీఫ్ సెక్రటరీ చేతులమీదుగా రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. మనుబోలు తహశీల్దారుగా పనిచేస్తున్న సుబ్బయ్య బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన సమయంలో ఉత్తమ సేవలకు గానూ అవార్డు అందుకున్నారు. గతంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ గా పనిచేసిన పి దేవి కుమారి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఏ ఈ ఆర్ వో గా ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు అందుకున్నారు. ఉదయగిరి బిఎల్ఓవై. హజరత్ బి,కావలి బిఎల్ఓ కే నాగార్జున నెల్లూరు జిల్లా నుంచి అవార్డులు అందుకున్నారు. జిల్లాకు చెందిన అధికారులు రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు

## నియోజకవర్గ నాయకులతో సమావేశమైన మంత్రి నారాయణ



**నెల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త- వైద్యం** నెల్లూ రు సిటీ నియోజకవర్గం నాయకులతో మంత్రి నారాయణ సమావేశం నిర్వహిం చారు. విజయవాడలో మం త్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమవేశానికి హాజరై న నాయకులు. సమావేశాని కి హాజరైన నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జీలు, క్లష్టర్ ఇన్‌ఛార్జీలు, ఇతర నాయకు లు. నియోజకవర్గంల 1,55,278 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడంపై నాయకులను నారాయణ అభినందించారు. నియోజకవర్గం అభివృద్ధి, పార్టీని మరింత బలోపేతం చేయడంపై నాయకులకు మంత్రి దిశానిర్ధేశం చేశారు. తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

## నగరంలో దారుణ హత్య



**నెల్లూరు క్రైమ్ జనవరి 25 ప్రభాతవార్త :** ప్రేమ వ్యవహారంలో వచ్చిన వివాదంతో యువకుడు ఒకప్పటి తన ప్రియురాలి తండ్రిని దారుణంగా హత్య చేసిన ఘటన నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ని జాకీర్ హుస్సేన్ నగర్ లో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. జాకీర్ హుస్సేన్ నగర్‌కు చెందిన మహబూబ్ బాషా బేకరీ వ్యాపారం చేస్తుంటాడు. అదే ప్రాంతానికి చెందిన షాహిద్ కు, మహబూబ్ బాషా కుమార్తెకు గతంలో వివాహ నిశ్చితార్థం జరిగింది. కానీ షాహిద్ ప్రవర్తన సరిగా లేకుండా, విచ్చలవిడిగా ప్రవర్తిస్తుండడంతో మహబూబ్ బాషా వివాహాన్ని రద్దు చేసుకున్నారు. అప్పటినుండి షాహిద్, మహబూబ్ బాషా పై కక్ష పెంచుకుని సమయం కోసం ఎదురు చూశాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం మృతుడి పై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. విషయం తెలుసుకున్న నవాబుపేట సీఐ నూర్ భాషా సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

## గణతంత్ర దినోత్సవానికి కలెక్టరేట్ ముస్తాబు



**నెల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త – కలెక్టరేట్** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం మువ్వన్నెల జెండా రంగులతో దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా నేడు గణతంత్ర ఉత్సవం సందర్భంగా ముందుగా, మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న జండాను జెసి కే కార్తీక్ ఎగరవేయనున్నారు.

# యువత తమ ఓటును తప్పని సరిగా నమోదు చేసుకోవాలి

### 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత ఓటు హక్కును కలిగి ఉండటం, వినియోగించుకోవడం రెండూ అతిముఖ్యం

### విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎస్ విజయభాస్కర్ రావు




**నెల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త, కలెక్టరేట్** శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవంను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలసి విక్రమ సింహపురి విసి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డిఓలు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం జరిగిన జాతీయ ఓటరు దినోత్సవ సమావేశంను జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విసి విజయభాస్కర్ రావు మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశ భవిష్యత్‌ను నిర్దేశించే యువత తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి యువత నూతన సంవత్సర పండుగను ఉత్సాహవంతంగా చేసుకున్నట్లుగానే, ప్రతి ఐదు సంవత్సరాలకు వచ్చే ఎన్నికల పండుగ లో కూడా ద్విగుణీకరించిన ఉత్సాహంతో పాల్గొనాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల ఎన్నికల్లో 95 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకుం టున్నారన్నారు. రాబోయే రోజుల్లో దేశ సరాసరి వయసు 29 సంవత్సరాలని, ప్రతి ఒక్క యువత ఓటు విలువ ను తెలుసుకుని భాధ్యతగా వినియోగిం చాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ పరిధిలోని 98 కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, తద్వారా నూతన ఓటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కుయని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా చాలామందికి ఓటు హక్కును కల్పించామని, ఇంకా జిల్లాలో 18 ఏళ్ళు నిండిన దాదాపు 60 వేల మంది ఓటరుగా నమోదు చేయించుకోవాల్సిన వారున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు గురించి భాధ్యత తీసుకోవాలన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ చేరే సమయంలో ప్రతి ఒక్కరినీ ఓటు నమోదు చేసుకునేవిధంగా ప్రోత్సాహించాలన్నారు. పాఠశాల స్థాయిలోనే ఓటు హక్కు గురించి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్‌సిసి, ఎన్ ఎస్ ఎస్, ఇతర సాంస్కృతిక క్లబ్బులు ద్వారా కాలేజీల్లో ప్రజాస్వామ్యంలో ఓటుకున్న ప్రాధాన్యతను తెలియజేయాలన్నారు. కాగా జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు తమ అభినందనలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, భారతదేశంలో ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లటానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటరు దినోత్సవ స్ఫూర్తితో యువత అందరూ ఓటు హక్కు నమోదుకు సిద్ధం కావాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అందించిన సందేశాన్ని వర్చువల్ గా ఆహుతులకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను వైస్ చాన్సలర్, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా అందజేశారు. అలాగే ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు కొప్పల నరసయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కృష్ణమ్మ, సుగుణమ్మ, కాంతారావు తదితరులను ఘనంగా సన్మానించారు. చివరగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఉదయ భాస్కరరావు, ఆర్డిఓ అనూష, డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమారి, ఆర్‌ఐఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కాయిన్స్ ఎక్స్‌పో నిర్వహణ అభినందనీయం




### విద్యార్థులు,ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
### -విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎక్స్‌పో ఉపకరిస్తుంది
### -ప్రాచీనకాల నాణేలలను తిలకించటం సంతోషానిచ్చింది
### -ఎక్స్‌ఫో ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**నెల్లూరు, జనవరి25 ప్రభాతవార్త-విద్య** నెల్లూరులో అంతర్జాతీయ కాయిన్స్, కరెన్సీ ఎక్స్‌పో-2025ను నిర్వహించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక పార్థసారధి నగర్‌లోని సద్గురు సిల్వర్‌ఓక్స్ సిబిఎస్‌ఈ పాఠశాలలో విజయవాడ శ్రీధర్స్ సిసిఈ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కాయిన్స్ ఎక్స్‌పో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను లాంచనంగా ప్రారంభించారు. తొలుత పాఠశాల విద్యార్థులు, కార్యక్రమ నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌కు పూలమాలలు, బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగత సత్కారాలు గావించారు. కలెక్టర్ మాట్లాడుతు ప్రపంచ దేశాలలోని వివిధ రకాలైన కరెన్సీ నోట్లు, నాణేలు, పురాతన, ఎంతో చరిత్ర కలిగిన నాణేలు, దేశ రిజర్వ్‌బ్యాంక్ అరుదుగా అచ్చువేసిన నోట్స్ అన్నీ ఈ ప్రదర్శనలో తిలకించం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు ఈ ఎక్స్‌పోను ఉచితంగా నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. అలాగే తన చిన్నతనంలో చూసిన, వినియోగించిన పురాతన నాణేలను చూడటంతో బాల్యస్మృతులు గుర్తుకు వచ్చాయన్నారు. జిల్లాలోని విద్యార్థులు, ప్రజలు ఈ ప్రదర్శనను తిలకించటం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందిచుకోవచ్చని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవానలి సూచించారు. మరో ముఖ్యఅతిధి ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు మాట్లాడుతు మన దేశ చరిత్రతోపాటూ ఇతర దేశాలకు చెందిన చరిత్రను కూడా ఒకే దగ్గర చేసేలా చేయటం గర్వకారణమన్నారు. అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సద్గురు సిల్వర్‌ఓక్స్ పాఠశాల డైరెక్టర్స్ షణ్ముఖ ఆచారి, వెంకటాద్రి నాయుడు, శ్రీధర్స్ కోచింగ్ సెంటర్ అధినేత శ్రీధర్‌లు మాట్లాడుతు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓడ్చి ఈ ప్రదర్శనను నెల్లూరులో నిర్వహించటం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో ప్రపంచంలోని అతి చిన్నదైన, అతి పెద్దదైన నోట్లతోపాటూ బంగారు, వెండి తో తయారు చేసిన కరెన్సీ ప్రధాన ఆకర్షనగా నిలిచాయన్నారు. సుమారు 25 దేశాలకు చెందిన కరెన్సీ, ప్రాచీన కాలానికి చెందిన 5వేలకు పైగా నాణేలు, రిజర్వ్‌బ్యాంక్ ప్రత్యేకంగా అచ్చువేసిన రూ.1000, 200, 250, 125, 50, 100, 10 కాయిన్స్, రాజులు, చక్రవర్తులు వినియోగించిన నగదు, అలాగే ఇతర దేశాలకు చెందిన స్టాంపులు ప్రదర్శనలో ఉంచామన్నారు. నేటి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ప్రదర్శనను అందరూ ఉచితంగా తిలకించేందుకు అన్నీ ఏర్పాట్లు చేశామని అందరూ ఈ ప్రదర్శనను తిలకించి విజయవంతం చెయ్యాలని వారు కోరారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను తిలకించారు. ఎఎమ్ఓ బి.సుధాకర్, సి.గౌరీ, పాఠశాల

# చిన్నాన్నను హత్య చేసి జైలుకు వెళ్లిన ఘనుడు

### - కాకాణితో కలిసి నాపై కుట్రలు చేసిన దుర్మార్గుడు
### - ఉత్తరాంధ్రలో వేల కోట్ల దోపిడి
### అధికారంతో ఈడీ, ఆర్ఓసీ, ఈసీలకు నాపై నా కుమారుడు పై ఫిర్యాదు చేసిన విజయసాయిరెడ్డి



**నెల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త** సొంత చిన్నాయనను చంపి జైలుకెళ్లిన చరిత్ర విజయసాయి రెడ్డి కుటుంబానిదని తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి మాజీ శాసనమండలి సభ్యుడు సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సోమిరెడ్డి నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాజీనామా పేరుతో రాత్రి నుంచి విజయసాయిరెడ్డి వేస్తున్న ఎత్తులు, పై ఎత్తులు, నక్క జిత్తులు చూస్తున్నాం కాంగ్రెస్, వైసీపీలకు వ్యతిరేకంగా పోరాడే నాపై కక్షకట్టి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి కుట్రలు చేసిన దుర్మారుడు విజయసాయిరెడ్డి అన్నారు. నా కుమారుడికి, మాకు సూట్ కేస్ కంపెనీలు, అక్రమ ఆస్తులున్నాయని, మనీ లాండరింగ్ చేశామని ఢిల్లీలో పలుకుబడి ఉపయోగించి ఈడీ, ఆర్వోసీ, ఐటీలకు ఫిర్యాదు చేశాడని వివరించారు. విజయసాయిరెడ్డి ఒత్తిడితో సాగిన విచారణలతో నా కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రెండేళ్ల పాటు నలిగిపోయాడని చంద్రమోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపిన ఆయా సంస్థలు, అధికారులు మా ఆర్థిక పరిస్థితి చూసి సానుభూతి చూపించి కేసులు క్లోజ్ చేశారన్నారు. మాది అల్లీపురం అయితే కొంచెం దూరంలోనే విజయ సాయిరెడ్డి ఊరు తాళ్లపూడి ఉంటుందన్నారు. తాతలు, తండ్రులు ఇచ్చిన ఆస్తులను రాజకీయాల కోసం అమ్ముకున్న కుటుంబం మాదని తెలిపారు. మా భూములను స్కూళ్లు, ఆసుపత్రులు, పేదల ఇళ్ల కోసం ఉచితంగా ఇచ్చాం. ఈ రోజు వాటి విలువ కోట్లాది రూపాయలు అన్నారు. విజయసాయిరెడ్డి చరిత్ర ఎంటో తెలుస్తా.. ఆయన తండ్రి పినతండ్రి కలిసి.. వాళ్ల చిన్నాయన్ని హత్య చేసి జైలుపాలయ్యారని గుర్తు చేశారు. మా పెదనాయన ఆదినారాయణరెడ్డి స్వాతంత్ర్య పోరాటంలో జైలుకెళ్తే విజయసాయిరెడ్డి నాయన చిన్నాయన మర్డర్ కేసులో ఊచలు లెక్కపెట్టి వచ్చారు. ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి గురించి విజయసాయి రెడ్డి గతంలో చాలా దుర్మార్గమైన భాష ప్రయోగించారని వెల్లడించారు. ఆ దుర్మార్గంపై ప్రశ్నించిన నాకు రూ.5కోట్లకు పరువు నష్టం దావా నోటీసు పంపాడని మండిపడ్డాడు. ఏం చేసుకుంటావో చేసుకో.. అని నోటీసులు చెత్తబుట్టలో పడేశారన్నారు. మెతకవారితో ముందుకు సాగే చాలా మంచివారైన ఉత్తరాంధ్ర ప్రజలపైనా పెత్తనం చేసి ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడు. తాళ్లపూడికి చెందిన విజయసాయిరెడ్డికి ఉత్తరాంధ్రతో ఏం సంబంధం.. నెల్లూరుకే చెందిన ఆయన వియ్యంకుడి పెత్తనం ఉత్తరాంధ్రలో ఏంటని సోమిరెడ్డి ప్రశ్నించారు. ఇద్దరూ కలిసి ఉత్తరాంధ్ర ప్రాంతంలో వేల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. గతంలో క్రూరమృగం కూడా ప్రవర్తించిన విధంగా విజయసాయిరెడ్డి వ్యవహారించారన్నారు. ఏ కారణం లేకుండా చంద్రబాబునాయుడిని జైలుకు పంపించారని తెలిపారు. 2029 ఎన్నికల నాటికి చంద్రబాబునా యుడు ప్రాణాలతో ఉండకూడదని కోరుకున్న దుర్మార్గమైన వ్యక్తి విజయసాయిరెడ్డి అన్నారు. ముసలి నక్కగా మారిన విజయసాయిరెడ్డి ఏ పార్టీలో అయినా చేరు.. ఎవరి కాళ్లు అయినా పట్టుకోవచ్చని చెప్పారు. విజయసాయిరెడ్డితో పాటు ఆయన వియ్యంకుడి కుటుంబం చేసిన పాపాలను ఎన్ని జన్మలెత్తినా దేవుడు క్షమించరు. ఫలితం అనుభవించి తీరాల్సిందేనన్నారు.

# ఉపాధిహామీలో జలగలు.. కూలీలనగదు విత్‌డ్రాలో సిబ్బంది చేతివాటం..

### సొంతంగా మనీ విత్‌డ్రా యాప్‌లు..
### అవినీతికి పాల్పడిన సిబ్బందికి డ్వామాలో పోస్టింగ్



**నెల్లూరు, జనవరి 25, ప్రభాత వార్త, కలెక్టరేట్** కంచే చేను మేస్తే అనే సామెత అందరికీ తెలిసిందే. ఒక పక్క మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు తప్పు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు అవుతున్న సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు, కలువాయి, రాపూరు, సైదాపురం, పొదలకూరు, సంగం, ఆత్మకూరు, బుచ్చి వంటి ప్రాంతాల్లో గ్రామాల్లో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలు పని చేసి న కూలీల నగదును వారి బ్యాంకుఖాతాలకు నేరుగా ప్రభుత్వం జమ చేయడం జరుగుతుంది. కానీ బినామీ పేర్లు రాసిన వారు ప్రవేట్ బ్యాంక్ యాప్ లు ఫోన్ లో వేసుకుని సిబ్బంది ఖాతాల్లోకి కూలీల నగదు డ్రా చేస్తున్న పరిస్థితి నెలకొంటుంది. కలువాయి మండలం చింతాలపాలెం, దాచురు వంటి ప్రాంతాల్లో పనికి రాక పోయిన బినామీ మస్టర్‌లు వేసి యాప్‌ల ద్వారా కూలీల నగదు డ్రా చేస్తున్నారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు కలువాయి, రాపూరు, సైదాపురం, పొదలకూరు, చేజెర్ల, ఆత్మకూరు, మర్రిపాడు మండలాల్లో ఎక్కువగా సిబ్బంది బ్యాంక్ ఖాతాలను పరిశీలన చేస్తే మరింత అవినీతి బయటకి వస్తుంది అని అర్థం అవుతుంది. జిల్లాలో అన్ని మండలాలలో కూలీల నందు నేరుగా బ్యాంక్ ద్వారా కాకుండా బయట బ్యాంక్ యాప్‌ల ద్వారా ఆధార్ నెంబర్‌తో పది వేలు వరకు విత్ డ్రా అయ్యే పరిస్థితి ఉంది. సిబ్బంది ఫోన్ నెంబర్ కు బయట యాప్‌లను ఫోన్‌లు ద్వారా డ్రా చేసిన నగదు డ్వామా కార్యాలయం అధికారుల చేతివాటం కూడా ఉన్నట్లు తెలుస్తుంది. రాపూరు మండలం లో పని చేస్తున్న ఒక కంప్యూటర్ ఆపరేటర్ నెల్లూరులోని వల్ల కుటుంబ సభ్యుల పేర్లు రాపూరు మండలం కంబాలపల్లె నందు భారీగా బినామీ పేర్లు రాసి ఆ గ్రామ పంచాయితీ ఫీల్డ్ అసిస్టెంట్ కి కంప్యూటర్ ఆపరేటర్ కి నగదు లావాదేవీల విషయంలో అధికారులకు ఫిర్యాదుల నేపథ్యంలో కంప్యూటర్ ఆపరేటర్ ను సస్పెండ్ చేశారు. మరల డ్వామా అధికారులు చేతివాటం ప్రదర్శించి మరల ఆ కంప్యూటర్ ఆపరేటర్ ను జిల్లా డ్వామా కార్యాలయం లో పోస్టింగ్ ఇచ్చి పని చేయించుకుంటున్నారు. కొన్ని కోర్టు కేసులు కూడా అక్కడ సెక్షన్ నందు వారికి అనుకూలమైన వారికి ఆ కోర్టు వ్యవహారాలు చూసే వ్యక్తి కోర్టు లో కేసు ముందుకు పోకుండా వుండుటకు లక్షల్లో అవినీతికి పాల్పడుతున్నట్లు ఉపాధి హామీ సిబ్బంది కోర్టు ను ఆశ్రయించిన వారు ఆరోపిస్తున్నారు. ఒక సారి కోర్టు వ్యవహారాలు చూసే వ్యక్తి అకౌంట్‌ని తనిఖీ చేస్తే మరి న్ని వివరాలు తెలుస్తాయని వారు ఆరోపిస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి కూలీల నగదు దగ్గర నుంచి సిబ్బంది పోస్టింగ్‌ల దాకా అంత చేతివాటం ప్రదర్శిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులకు కొన్ని విషయాలు తెలియక పోవడం వల్ల వారు అక్కడ కుర్చీల్లో తిష్టవేసి డ్వామా పీడీ దాకా తెలియనివ్వడం లేదు. ఇక నైనా ఉపాధి హామీ సిబ్బంది బ్యాంక్ బ్యాంక్ ఖాతా నుంచి ఉపాధి జాబ్ కార్డ్ కలిగిన కూలీల బ్యాంక్ ఖాతాలను తనికి చేస్తే మరిన్ని విషయాలు బయటకు వస్తాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక చాలా వరకు డ్వామా లో ప్రక్షాళన అయినట్లు తెలుస్తోంది. లక్ష దాటి తే క్రిమినల్ కేసు నెల్లూరు జిల్లా కలువాయి మండలం ఏకంగా 58 లక్షలు జరగడం అందరికీ తెలిసిందే.



## సమాజ అభివృద్ధిలో చదువే కీలకం



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువే ప్రధాన ఆయుధమని మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం జిల్లా పరిషత్ ద్వారా వచ్చిన విజయదీపికలను 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి అనేది అత్యంత కీలకమని, దీనిని దృష్టిలో పెటుకుని ప్రతి విద్యార్థి కష్టపడకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. జిల్లా స్థాయిలో ఈ పాఠశాలకు ఒక మంచి గుర్తింపు ఉందని, దానిని రెట్టింపు చేసేలా ప్రతి విద్యార్థి ఒక దృఢ సంకల్పాన్ని ఎంచుకోవాలన్నారు. యువనేత బెల్లంకొండ విజయకుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులంతా నూరుశాతం ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఎంతో వ్యయప్రయాసలతో చేర్చి అందజేసిన ఈ విజయదీపికలను ప్రతి విద్యార్థి పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు టవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి పలు సూచనలు చేశారు. అనంతరం 224 మంది విద్యార్థినిలకు విజయదీపికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**– బెల్లంకొండ విజయకుమార్ చొరవ స్ఫూర్తిదాయకం**

ఈ పాఠశాలలోని విద్యార్థినులకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు గానూ తన సొంత నిధుల నుంచి యూనిఫామ్ ఏర్పాటుకు రూ. 50 వేలు విరాళంగా యువనాయకుడు బెల్లంకొండ విజయకుమార్ చొరవ స్ఫూర్తిదాయకం అని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఇటువంటి దాతల సహకారం ఎంతైనా అవసరమని ఈ సందర్భంగా ఆమె విజయకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, గీతామాధురి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**కోవూరు, జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆరు మంది సీనియర్ సిటిజన్స్‌ను శాలువా, పూలమాలతో కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అదేవిధంగా ఈ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళి మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి పోటీ తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. క్విజ్ కాంపిటేషన్‌లో లెండి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్. కోదండరామ్ ప్రథమ బహుమతి, డి. వెంకట నవీన్‌కుమార్ ద్వితీయ బహుమతి, కె. వెంకట హర్షితలు తృతీయ బహుమతిలు కైవసం చేసుకున్నారు. వ్యాసరచన పోటీల్లో గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు ఎస్. హారిక ప్రథమ బహుమతి, సీహెచ్ హర్షిత ద్వితీయ బహుమతి, డి. నవ్యశ్రీ తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. డిబెట్ కాంపిటేషన్‌లో వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సీహెచ్ గౌతమ్ రంజిత్ ప్రథమ బహుమతి, సీహెచ్ రిషిత ద్వితీయ బహుమతి, ఎస్‌కే నూర్ తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. వీరందరికీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మెరిట్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, డిప్యూటీ తహసీల్దార్ నాసర్ , ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, సీనియర్ అసిస్టెంట్‌లు కిరణ్, సుధా,గ్రామ రెవిన్యూ అధికారులు నాగేశ్వరరావు, మల్లికార్జున్‌రావు, శ్రీనివాసులురెడ్డి, జయరాజ్, తదితరులు ఉన్నారు.

**– ఆకట్టుకున్న ర్యాలీ** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కోవూరు పురవీధుల్లో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత వివిధ శాఖల అధికారులు ప్లకార్డులు చేబూని నినాదాలు చేస్తూ స్థానిక గాంధీ పార్కు వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో జేబీఆర్ కళాశాల విద్యార్థులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'పేట'లో జాతీయ ఓటర్ల దినోత్సవం



**అనుమసముద్రంపేట, జనవరి25,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ తహసిల్దార్ జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, విఆర్ఓలు, బిఎల్ఓలు, సిబ్బంది విద్యార్థులతో కలిసి నగరఖానా మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం గా ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా సీనియర్ సిటిజన్‌ను ,తొలి ఓటు హక్కు పొందిన వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్‌వలి, ఎఎస్ఒ రాజేంద్ర , విఆర్ఒలు పాల్గొన్నారు.

## బీఈఏఎస్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శ్రీనివాసులు



**నెల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి క్యాలెండర్‌ను శనివారం తిరుపతిలోని కపిల్ తీర్థం రోడ్డులో ఉన్న తిరుపతి రీ–రెస్ట్ హోట ల్‌లో తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు మోహన్‌లు ఆవిష్కరించడం జరిగింది. తిరుపతి ఎమ్మెల్యే మాట్లా డుతూ బలిజ ఉద్యోగుల వలనే నేను అత్యధిక మెజార్టీతో గెలిచానని, మీకు ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారం చూపుతానని, తిరుపతిలో బలిజ భవన్ త్వరలో నిర్మిస్తానని అన్నారు. బీస్ అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి చక్రధర్, ఉప అధ్యక్షులు మునిశేఖర్, మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జన గణనలో అన్ని తప్పులే



**నెల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** జనాభా గణన 2011 డేటాలోని లోపాలు ఉండటం వల్ల ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రభావం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ప్రవీణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ 2011 జనాభా గణన డేటా ఆధార్‌కి లింక్ ఇవ్వడం వల్ల చాలా మందికి ఈకేవైసీ చేయకపోవడం, పలువురి పేర్లు లేకపోవడం, పేరు, లింగ తప్పులు ఉండటం వల్ల ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీలో ఆలస్యం అవుతోందని, ముఖ్యంగా 70 సంవత్సరాల వయస్సు లోపు వృద్ధులు ఈ సమస్యతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు .2011 జనాభా గణన డేటాలో లేనివాళ్లు అవగాహన లేక ఏబీహెచ్‌ఏ కార్డు తీసుకొని వెళ్లి ఇతర రాష్ట్రాల నుంచి తిరిగి వస్తున్నారు. ఈ సమస్య కారణంగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం నిర్వీర్యం అవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆమోదించిన ఆయుష్మాన్ భారత్ కార్డులు కూడా ఇంకా లబ్దిదారుల చేతికి చేరకపోవడం మరో ప్రధాన సమస్యగా ఉందని, చాలా మంది ప్రజలు తమ పేర్లు ఆమోదితమైనప్పటికి, కార్డులు అందకపోవడం వల్ల పథకం ద్వారా అందే ఆరోగ్య సేవలకు దూరమవుతు న్నారు. 2011 జనాభా గణన డేటాను తిరిగి రీ సర్వే చేసి సరి చేయాలని, కొత్త వారిని జనాభా గణన డేటాలో చేర్చాలని, ఆయుష్మాన్ భారత్ పథకం అమలును సులభతరం చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నానన్నారు. ఏబీహెచ్‌ఏ కార్డు, ఏబీ– పీఎంజే ఏవై కార్డుల మధ్య ఉన్న వ్యత్యాసం గురించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికి అందించాలంటే డేటాను సరిచేయడం అత్యవసరమని ప్రవీణ్ తెలిపారు.

## చేజర్ల పరామర్శలు



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని సీపీఎం సీనియర్ నాయకులు పెట్రోల్ బంక్ అధినేత పచ్చిపాల శ్రీనివాసులురెడ్డి మాతృమూర్తి సుగుణమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి శనివారం పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు విజయ్ మురళీకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు నాన్నమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు రవీంద్రరెడ్డి, శ్రీనివాసులు, విజయ్, మురళీకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉన్నారు.

## సూర్యకిరణాలతో ,ఆదాయం పెంపు



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** సూర్యకిరణాల ద్వారా విద్యుత్ వినియోగదారుడు తమ ఆదాయాన్ని గణనీయంగా. పెంపుదలచేసే అవకాశాన్ని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని వీటిని వారు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు.ట్రాన్స్కో డివిజన్ ఇంజనీర్. కె మధుసూదన్ రెడ్డి తెలిపారు.. కోవూరు లోని బుద్ధి వారి వీధిలో ఉన్న ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కూడా సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులు తమ వంతు చొరవ తీసుకోవాలన్నారు ఈ సోలార్ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు ఏర్పాటు చేసుకుంటే. విద్యుత్ ఉత్పత్తి తో పాటు తమ ఆదాయాన్ని గణనీయంగా పెంపు చేసేందుకు మంచి అవకాశం ఉందన్నారు. ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని ఇటువంటి మంచి అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో కోవూరు ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ ముని రాజా. సీనియర్ టిడిపి నాయకులు పిచ్చుక మధుసూదన్ రావు భువనగిరి మల్లికార్జున జక్కల మహేష్ లు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సోలార్ వెండర్స్, తో పాటు విద్యుత్ వినియోగదారులు ఉన్నారు

## చట్టాలపై మహిళలు అవగాహనా కలిగి ఉండాలి



**బిట్రగుంట జనవరి 25 ప్రభాతవార్త:** సమాజంలో మహిళలు మహిళా చట్టా లపై అవగాహన పెంచుకొని రక్షణ పొం దాలని జిల్లా న్యాయ సేవ ది కార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి కెవాణి పేర్కొ న్నారు. జాతీయ మహిళా కమిషన్ మరి యు జాతీయ న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ సహకారంతో బోగోలు మండలం వెలుగు కార్యాలయం ఆవరణలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు పరిరక్షణ కొరకు జాతీయ స్థాయిలో మహిళా కమిషన్ పనిచేస్తుందని అలాగే న్యాయవ్యవస్థలో లోక్ అదాలత్ కూడా మహిళలకు చట్టాల పట్ల అవగాహన పెంపొందిస్తూ ముఖ్యంగా మహిళల్లో న్యాయ విజ్ఞానాన్ని అందించి అందరికీ న్యాయం అందించేవిధంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కావలి సీనియర్ సివిల్ జడ్జి మరియు లోక్ అదాలత్ చైర్మన్ ఎం శోభ మాట్లాడుతూ మహిళల వరకట్న నిషేధ చట్టం మరియు లింగ నిర్ధారణ నిషేధ చట్టం బాల్య వివాహాల నిషేధంపై మహిళలకు అవగాహన కల్పించినారు. అలాగే జాతీయ న్యాయ సేవాధికారికసంస్థ హెల్ప్ లైన్ 15100 సాయం పొందాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విక్రమ సింహ మరియు స్పెషల్ మాజిస్ట్రేట్ పరశురాం, లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది కెనడి, న్యాయవాదులు శ్రీదేవి, జయలక్ష్మి, అభిషేక్, ఎస్సై భోజ్య నాయక్ మహిళలు పోలీస్ సిబ్బంది లోక అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న మహిళలకు జ్యూట్ సంచులను ఉచితంగా పంపిణీ చేసినారు.

## మారు కుటుంబానికి కాకాణి నివాళులు



**వెంకటాచలం,జనవరి 25,ప్రభాతవార్త:** పుంజులూరుపాడు గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షులు మారు రఘురామిరెడ్డి అనారోగ్యంతో మరణించడంతో మారు రఘురామిరెడ్డి పార్థివ దేహానికి మాజీ మంత్రి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి శనివారం పుంజులూరుపాడు గ్రామానికి చేరుకొని రాఘురామిరెడ్డి పార్థవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటూ ఏ అవసరం వచ్చిన అండగా నిలుస్తానని కాకాణి పేర్కొన్నారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మొహన్ నాయుడు,భాస్కర్ నాయుడు,కనుపూరు కోదండ రామిరెడ్డి,ప్రభాకర్ రెడ్డి డక్కిలి రమణయ్య మండలంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి ఆర్‌టిసి నుండి కడప ఎక్స్‌ప్రెస్ పున:ప్రారంభం
## ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు



**కావలి, జనవరి25 ప్రభాతవార్త :** కావలి ఆర్‌టిసి డిపోనుంచి సోమవారం కడప ఎక్స్‌ప్రెస్‌బస్సును పున:ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. ఇటీవల రద్దు చేసిన ఈ ఎక్స్‌ప్రెస్ బస్సును ఆర్‌టిసి జోనల్‌ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిల ఆదేశాలమేరకు కడప బస్సును పున:ప్రారంభిస్తున్నారన్నారు. ఈ బస్సు కావలిలో ఉదయం 6:45 గంటలకు బయలుదేరి 11:50కు కడపకు చేరుతుందన్నారు. తిరిగి కడపలో మధ్యాహ్నం 12:30 గంటలకు బయలుదేరి కావలికి సాయంత్రం 6 గంటలకు చేరుతుందన్నారు. గతంలో సరైన ఆదాయంలేనందున రద్దుచేయబడిన ఈ సర్వీసును ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని డిపోమేనేజర్ శ్రీనివాసులు కోరారు.

## పాఠశాలలో మోటార్ ఏర్పాటుకు ఉపాధ్యాయిని చొరవ





**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నూతన మోటార్ ఏర్పాటుకు గానూ అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని డి. శైలజ రూ. 10 వేలు వ్యయం చేసి ఒక మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు శైలజను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి ప్రత్యేకంగా అభినందించారు. అడిగిన వెంటనే మోటార్ ఏర్పాటుకు శైలజ ముందుకు రావడం ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు.

## పశు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరం



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ పశువైద్య శిబిరాలు పాడి రైతులకు ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ శ్రీదేవి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి శిబిరాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్ మాట్లాడుతూ ఈ పశు వైద్య శిబిరంలో 27 గేదెలకు చూలు పరీక్షలు, 3 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 74 గేదెలకు నట్టల నివారణ మందులను, 64 దూడలకు నులిపురుగు మందును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవీంద్రరెడ్డి,ఆదాల శివారెడ్డి, జనసేన నాయకులు రఘు, పశు సహాయకులు ఉన్నారు.

## సంగంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ




**సంగం జనవరి 25 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సంగం తహసిల్దారు కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు తహసిల్దారు సోమ్లానాయక్ నేతృత్వంలో ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవ హారం చేశారు. ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దారు సోమ్లానాయక్ మాట్లాడుతు ఓటు హక్కు చాలా విలువైనదని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దారు కార్యాలయంలో సీనియర్ ఓటర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విద్యార్దులు,రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆంగ్ల అధ్యాపకులు రాజకుమార్ కు డాక్టరేట్ ప్రధానం



**వెంకటాచలం,జనవరి 25,ప్రభాతవార్త:** అద్దంకి పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఆంగ్ల అధ్యాపకులు గా పని చేస్తున్న రాజకుమార్ కి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పి హెచ్ డి ని ప్రధానం చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనల మీద " హ్యూమానిజం అండ్ సివిలైజేషన్ ఇన్ ది సెలెక్ట్ ప్రొజ్ వర్క్స్ అఫ్ రబీంద్రనాథ్ ఠాగూర్ : ఎ కాంటెంపొరరీ పర్స్పెక్టివ్" అన్ని అంశం ప్రధాన ఇంటివృత్తం గా తన పరిశోధన సాగిందని రాజకుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేశారు. అంతరించి పోతున్న మానవతా విలువల్ని, విశ్వ మానవ కుటుంబం యొక్క ఆవశ్యకత ను రవీంద్రుడి రచనల ఆధారంగా నేటి ప్రపంచానికి తన పరిశోధన చాటి చెపుతోందని డాక్టర్ రాజకుమార్ తెలియచేసారు. యూనివర్సిటీ లోని ఆంగ్ల శాఖలో పని చేస్తున్న ఆంగ్ల ప్రొఫెసర్ ప్రభాకర్ ఈ పరిశోధనా వ్యాసానికి పర్యవేక్షకులు గా వ్యవహరించారు.

## దగదర్తిలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ




**దగదర్తి, జనవరి 25, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని జడ్పీహెచ్‌లో తహశీల్దార్ పి.కృష్ణ ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ నుండి వెలుపోడు రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యతను తహశీల్దార్ వివరించారు. ఉత్తమ బీఎల ఓలకి తహశీల్దార్ కార్యాలయంలో అవార్డులు అందజేశారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్షన్ ఆపరేటర్ ఎస్‌కే షహుల్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద గర్భిణీలకు పౌష్టికాహారం అందజేసిన ఆరవ మహేష్



**ఇందుకూరుపేట, జనవరి 25, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామం నందు రక్తహీనతతో బాధపడుతున్న అత్యంత పేదరికలో ఉన్న నలుగురు గర్భిణీ స్త్రీలకు, ఒక బాలింతకు ప్రొవిజన్స్, న్యూట్రిషన్ డైట్, చీరలు ఒక్కొక్కరికి రూ2వేలు వంతున ఐదుగురికి రూ.10వేల రూపాయలతో సామాన్లు ఆరవ మహేష్ కుమార్ ఎల్‌డీ కంప్యూటర్, జగదేవి పేట పీహెచ్‌సీ ,భార్య అనిత పంచాయతీ సెక్రటరీ సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సబ్ ట్రెజరీ అధికారి యువి రమణారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్, దాతల మహేష్ కుమార్– అనిత, సేవా టీమ్ నిర్వాహకులు ఆరవ పరిమళ, హెల్త్ సూపర్‌వైజర్ రమా అందజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఏపీ హసం జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు మాట్లాడుతూ ఆరవ మహేష్ కుమార్ మొదటి భార్య స్వర్గీయ భూదూరు సుకృత మగ బిడ్డకు జన్మనిచ్చి మూడో రోజు బాలింతగా మరణించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజున భార్య బూదూరు సుకృతను గుర్తు చేసుకుంటూ వారిక పేరు మీదుగా నిరుపేద గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మంచి పౌష్టికాహారం ప్రొవిజన్స్ అందజేయాలని తలంపుతో ముందుకు వచ్చిన మహేష్ కుమార్ సేవలను కొనియాడారు. గర్భవతిగా, బాలింతగా ఉన్నప్పుడు రక్తహీనతతో ఇతర అనారోగ్య సమస్యలతో మరణించకుండా ఉండేందుకు తమవంతుగా సహాయం చేయడం కుటుంబ సభ్యులు చనిపోయినప్పుడు వారికి గుర్తుగా ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేస్తూ ఉండాలని మహేష్ కుమార్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్, ఎస్‌టీఓయువీ రమణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓలు సాయి శార్వాణి, విజయ రాణి, సచివాలయం హెల్త్ సెక్రటరీలు సుజాత, యానాదమ్మ, ఆశా, వాలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), జనవరి25ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం శనివా రం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం,గోపూజ,పూలాంగీ సేవ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి 9.30లకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఆధి లక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితులు వేదమంత్రోచ్ఛారణలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ప్రాకారోత్సవం నిర్వహించి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన వసతి,దర్శనం, బోజన, ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,పులగల నరసింహ వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా,ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, సాయి స్వామి,నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు విలువ తెలుసుకోవాలి



**రాపూరు,జనవరి25ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఓటు హక్కు యొక్క విలువ తెలుసుకోవాలని రాపూరు పట్టణ గ్రామ రెవెన్యూ అధికారి సందీప్ కోరారు. శనివారం జాతియ ఓటర్ల దినోత్సవం సందర్బంగా ఆయన రాపూ రులోని పోలింగ్ కేంద్రంలో ఓటర్ల దినోత్సవాన్ని తహశిల్దార్ లక్ష్మీ నరసింహం ఆదేశాల మేరకు నిర్వహించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైన ఆయుధమన్నారు. దీని ద్వారా మన ల్ని పాలించేందుకు మంచి పాలకులను ఎన్నుకునే అవకా శం వుందని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి ఓటును నిర్భయంగా ప్రతి ఎన్ని కలలో వినియో గించు కోవాలని కోరారు.ఈ సందర్బంగా పోలింగ్ కేంద్రం పరిధిలోని సీనియర్ ఓటర్‌కు శాలు వాకప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బి.ఎల్.ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు గొట్టిపాటి కొండపనాయుడు

**జలదంకి,జనవరి25,ప్రభాతవార్తః** విలువలకు కట్టుబడి రాజకీయరంగంలో విశ్వసనీయతకు మారుపేరుగ నిలిచి అందరి మన్ననలను పొందిన స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు ఆదర్శప్రాయుడుగా నిలిచారని పలువురు కొనియాడారు.కావలి మాజీ శాసనసభ్యుడు మండలవాసి జికెఎన్ 23వ వర్ధంతిని శనివారం జలదంకి మండలంలో ఘనంగా జరుపుకున్నారు.అందరికి పెద్దాయనగ సుపరిచితుడైనగొట్టిపాటి స్వంత పంచాయతి గట్టుపల్లికి కూటమినేతలు,అభిమానులు పెద్దసంఖ్యలో చేరుకొని దివంగత నేత విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.జోహార్ గొట్టిపాటి వంటి నినాదాలతో ఆప్రాంతాన్ని మారుమ్రోగించారు.ఈసందర్భంగ నేతలు మాట్లాడుతు రాజకీయ రంగంగలో మకుటంలేని మహరాజుగ,రైతుజన బాంధవుడిగ,గొప్ప రచయితగ ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేశారని కొనియాడారు.ఉత్తరకాలువ సాధనకు ఆహర్నిషలు కృషిచెసిన పెద్దాయన కర్షకలోకానికి కలకాలం గుర్తుండిపోతారని శ్లాఘించారు.అంతేకాకుండ మండల అభివృద్దికి ఆయన చేసిన సేవలు మరువరానివని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కొండపనాయుడు ప్రియశిష్యుడు తల్లపనేని మధుసూదన్‌రావు,కొల్ల రాధాకృష్ణ, మునగాల తిరుమలరెడ్డి,పచ్చా పెంచలనాయుడు,కొర్రపాటి రామారావు,స్వర్ణా కొండపనాయుడు, గంటా అశోక్,జనసేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య,అంబటి ప్రసాద్,జలదంకి ఎంపిటిసి కుట్టుబోయిన మధవరావు యాదవ్ తదితరులు పాల్గొనగ,మండలకేంద్రమైన జలదంకిలోని టిడిపి కార్యాల యంలో మండలపార్టీ అధ్యక్షుడు పులిగుంట మదుమోహన్‌రెడ్డి,సీనియర్‌నేత వంటేరు జయచం ద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో గొట్టిపాటి వర్ధంతిని ఘనంగా జరిపారు.జికెఎన్ చిత్రపటానికి పూలమా లలువేసి నివాళులర్పించారు.పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు.గొట్టిపాటి లేనిలో టు తీరనిదని అన్నారు.కార్యక్రమంలో పార్టీనేతలు ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చదువే మార్గం



**కావలిరూరల్, జనవరి25 ప్రభాతవార్త :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చదువేమార్గమని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలియచేశారు. కావలి వెంగళరావు నగర్‌లోని మున్సిపల్ ఉన్నతపాఠశాలనందు 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న వంద రోజుల విద్యానిర్వహణ ప్రణాళికపై విద్యాశాఖ అధికారి గోవిందయ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలనచేస్తూ వారి పరీక్షల మూల్యాంకనాలను అంచనావేయడం జరిగిందన్నారు. విద్యా ర్థులకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 30 రోజులు మాత్రమే ఉన్నాయని ఏకాగ్రతతో చదివితే ఉత్తీర్ణత సాధించడమే కాకుండా మంచి ఫలితాలను పొందవచ్చని తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేయించి కొన్ని ప్రత్యేకమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న భోజనపథకం నిర్వహణ, పోషకాహార రుచిని, శుచిని పరిశీలనచేయడం జరిగింది. జెడ్పి పాఠశాల విద్యార్థులకు విజయదీపికలు అందచేశారని మున్సిపల్ పాఠశాలకు సంపూర్ణంగా అందచేయలేదని ఎంఈఓ గోవిందయ్యను విద్యార్థులు కోరగా ఆయన వెంటనే స్పందించి పరిశీలనచేసి ఏర్పాటుచేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



**బిట్రగుంట జనవరి 25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలు లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, అధికారులు తో ప్రజలలో చైతన్యం కోసం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ కుమార్ మాట్లా డుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు పొంది సమర్దులు అయిన నాయకత్వంను ఎన్నుకొని దేశానికీ అందించాలన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కువ బ్రాయుధలాంటిదన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ లను ఆయన సన్మానం చేశారు.

## గోవిందరెడ్డి ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, జనవరి25 ప్రభాతవార్త :** కావలి పట్టణం ముసునూరు రాఘవేంద్ర కాలనీకి చెందిన పులిమి గోవిందరెడ్డి ఉత్తరక్రియల్లో శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. గోవిందరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో జాతీయ ఓటర్ దినోత్సవం



**మర్రిపాడు,జనవరి25,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులోని జిలా ్లపరిషత్ ఉన్నతపాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఎఎస్ఓ కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్‌ను సన్మానించారు. విద్యార్థు లకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయికిరణ్, బిఎల్ఒలు సు ప్రజ,మేరీ, అహ్మద్, విఎఎ లక్ష్మి, లహరి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గొట్టిపాటికి నివాళులర్పించిన మన్నవ రవిచంద్ర



**కావలి, జనవరి25 ప్రభాతవార్త :** కావలి పట్టణ ట్రంకురోడ్డులోని దివంగతనేత, మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు కాంశ్యవిగ్రహానికి శనివారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర పూలమాలవేసి నివాళులర్పించారు. గొట్టిపాటితో ఆయనకున్న సత్సంబంధాన్ని గుర్తుచేశారు. గొట్టిపాటి సేవలను కొనియాడారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కావలి రాజకీయాలలో నిజాయితీకి నిలువుటద్దం “గొట్టిపాటి”

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



**కావలి,జనవరి25 ప్రభాతవార్త :** కావలి ప్రాంత రాజకీయాలలో నిజాయితీకి నిలువుటద్దంగా నిలుస్తూ తనకంటూ ఒక ముద్రవేసుకుని ప్రత్యేకతను చాటిచెప్పి నవ్యక్తి, దివంగత మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కొనియాడారు. శనివారం కావలి ట్రంకు రోడ్డు ఏరియావైద్యశాలవద్ద ఉన్న గొట్టిపాటి కొండపా నాయుడు విగ్రహంవద్ద 23వ వర్ధంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. గొట్టిపాటి కాంశ్యవిగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మంచి మనోభావాలు కలిగిన గొట్టిపాటి శిష్యులు నేటికి టిడిపిలోనే కొనసాగుతున్నారని ఎంతైనా అభినందనీయమన్నారు. రాజకీయాల్లో అంచలంచలుగా ఎదిగిన వ్యక్తి గొట్టిపాటి అన్నారు. కార్యకర్తల మనోభావాలకోసం, కార్యకర్తల రక్షణకోసం ఎంతదూరమైనా వచ్చి వారికోసం పాటుపడినవ్యక్తి గొట్టిపాటి అన్నారు. సోమశిల ఉత్తరకాలువకోసం ఎంతో కృషిచేశారన్నారు. నీటిని సాధించిన వ్యక్తి గొట్టిపాటి అన్నారు. రైతులు పంటలు పండించుకుని ఆనందంగా ఉండడానికి కారణం ఆయనే అన్నారు. అందుకే సోమశిల ఉత్తరకాలువకు గొట్టిపాటి కొండపనాయుడు ఉత్తరకాలువగా టిడిపి ప్రభుత్వం నామకరణం చేయడం జరిగిందన్నారు. గొట్టిపాటి ఆశయాల సాధనలో పయనిస్తామన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా రాజకీయాల్లో ఒక ప్రత్యేకతను సంతరించుకున్న మంచి నాయకుడు గొట్టిపాటి అన్నారు. అందరి రాజకీయనేతల మన్ననలను పొందినవ్యక్తి అన్నారు. విలక్షణమైన రాజకీయనేతగా, నీతి, నిజాయితీకి మారుపేరుగా గొట్టిపాటి ప్రజల హృదయాలలో నిలిచిపోయారన్నారు. ఆయన మనమధ్యలేక 23 సంవత్సరాలు అయినప్పటికి గొట్టిపాటిపట్ల నేటికి అభిమానం తరగలేదనడానికి ఈ వేడుకలే ఓ పెద్ద నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రముఖన్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, నుడా మాజీ డైరక్టర్ పాలడుగు రంగారావు, జిల్లారైతుసంఘం ఉపాద్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, జనసేన పట్టణ అద్యక్షుడు పొబ్బ సాయివిఠల్, టెలికాం జిల్లా అడ్వైజరి కమిటిసభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం నేత శ్రీరాములు, మాజీ జెడ్పిటీసీ సభ్యులు నాయుడురాంప్రసాద్, టిడిపి మహిళాపట్టణ అద్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించారు.

## టిడిపినేత పూనూరు రవికుమార్‌రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి25 ప్రభాతవార్త :** కావలి టిడిపి సీనియర్‌నేత పూనూరు రవికుమార్‌రెడ్డి మృతిచెందారని విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి 9వ వార్డులోని ఆయన నివాసానికి శనివారం టిడిపినేతలతో వెళ్లారు. పూనూరు మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. పూనూరు కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేవెంట టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంగారెడ్డిపాళెంలో ఓటర్ల దినోత్సవం



**సంగం జనవరి 25 ప్రభాతవార్త :** వెంగారెడ్డిపాళెం గ్రామంలోని పంచాయితీలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు ఓటు హక్కు అనేది చాలా విలువైనదని అన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పకుండా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. విఆర్ఓ శోభన్‌బాబు,పంచాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్,అంగన్‌వాడీ టీచర్ సుగుణమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్‌బూత్ స్థాయిలో సంవిధాన్ గౌరవ్‌అభియాన్ బిజెపి నేతలు



**కావలి, జనవరి25 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణంలోని పలు పోలింగ్ బూత్‌ల పరిధిలో సంవిధాన్ గౌరవ్‌అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడారు. భారత రాజ్యాంగం అమలులోకివచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బిజెపి కేంద్రనాయకత్వం ఆదేశాలమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్‌బూత్‌ల పరిధిలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ సంవిధాన్ గౌరవ్‌అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అంబేద్కర్ రచించిన భారతరాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఆయన జీవితానికి సంబంధించిన ప్రదేశాలను పంచతీర్థాలుగా గుర్తించి అభివృద్ధి చేసింది బిజెపి అన్నారు. ఆదివాసి మహిళ దేశఅత్యున్నతపీఠంపై కూర్చున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన సామాన్యుడు ప్రధానమంత్రిగా దేశానికి సేవచేస్తున్నారన్నారు. ఇదంతా అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగ ఫలితమేనన్నారు. అటువంటి రాజ్యాంగనిర్మాతను 60 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిందన్నారు. వర్తమానానికి, భవిష్యత్తుకు భారతరాజ్యాంగం యొక్క విశిష్ఠతను తెలియచేసేలా ప్రతి పోలింగ్ బూత్‌స్థాయినుంచి సంవిధాన్ గౌరవ్‌అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజరి కమిటి సభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్సీమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, 1వ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్‌కుమార్, పట్టణ ప్రధానకార్యదర్శి కూరాకుల సవీంద్ర, సీనియర్ నాయకులు వల్లెపు తిరుపతయ్య, తూమాటి తిరుపతిస్వామి, దేవాండ్ల రాజేష్, మేదరమెట్ల మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు మినీ గోకులాలు వరం



**వింజమూరు,జనవరి25,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాడిరైతులకు మినీ గోకులాలు ఒక వరమని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. శనివారం కాటేపల్లిలో పాడిరైతు ఆనాటి వీరయ్య నిర్మించిన మినీ గోకులాన్ని చల్లా వెంకటేశ్వర్లు, గూడా నరసారెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పాడి రైతులను ప్రోత్సహించేందుకు జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం ద్వారా 90శాతం సబ్సిడీతో మినీ గోకులాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ గోకులాలు రైతులకు తమ పశువులను ఎండ, వాన నుండి రక్షించుకునేందుకు, పాల దిగుబడిని పెంపొందించుకునేందుకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ 11వేల మినీ గోకులాలను ప్రారంభించారన్నారు. ఉదయగిరి నియోజకవర్గం లోని పాడిరైతులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అత్యధికంగా మినీ గోకులాలను మంజూరు చేయించారన్నారు. పాడిరైతులు మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు నాగిరెడ్డి, ఓంకారం వేణుగోపాల్, వెంకటరమణయ్య, వల్లెబోయిన రమేష్, పల్లా మార్కొండేయులు, శ్రీనివాసులు, పల్లా మాధవ, కొండా నారాయణ, రత్నం, ఎన్ఆర్ఇజిఎస్ ఇసి సునీల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తులను కలిసిన న్యాయవాది సాయిప్రసాద్



**కావలిరూరల్, జనవరి25 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్‌సర్వీసెస్ అథారిటి ఆధ్వర్యంలో న్యాయ వాదులకు మీడియేషన్ మీద అవగాహన, శిక్షణ సదస్సు గుంటూరులోని మెడికల్ కళాశాలనందు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు కావలి న్యాయ వాదులు ఐ.సాయిప్రసాద్, పి.సునీల్‌కుమార్‌సింగ్‌లు పాల్గొన్నారు. స్టేట్ లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరి ఎం.బబిత, మరో న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పలువిషయాలను తెలుసుకోవడం జరిగింది.

## అధిక మోతాదులో నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలి



**సైదాపురం, జనవరి 25, ప్రభాతవార్త :** రైతుల అధిక మోతాదులో నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పాలూరు, అనంతమడుగు గ్రామ రైతు సేవ కేంద్రం పరిధిలో రైతులతో శనివారం ఆమె రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు వేసిన వరి, నిమ్మపంటలను ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై మాట్లాడుతూ అధికంగా రైతులు నత్రజని ఎరువులు వాడటం వలన తెగుళ్లు, పురుగులు ఎక్కువగా సోకే అవకాశం ఉందని ఆమె సూచించారు. లాభసాటి వ్యవసాయంపై ఆమె రైతులకు అవగాహన కల్పించి పలు తెగుళ్లపై మందులను సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్యామ్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**బుచ్చి జనవరి 25 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బంగా నారాయణపురం పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు అర్హులని తెలిపారు.భారతరాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులలో ఓటు హక్కు చాలా విలువైనదని అన్నారు. ప్రతి ఏటా జనవరి 25 వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మల కల్పన, విద్యాకమీటి ఛైర్మన్ మోర్ల గోవర్ధన్, గ్రామ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి




**చేజర్ల జనవరి 25 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని చేజర్ల తహసిల్దారు బి.మురళీ తెలిపారు. ఈ సందర్బంగా చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చేత ఓటర్స్ డేపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. అలాగే సీనియర్ సిటిజన్లను శాలువాతో సన్మానించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాస్ కిట్లుపంపిణీ



**అనుమసముద్రంపేట, జనవరి25,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని ఉల్లాస్ కార్యక్రమంలో పనిచేస్తున్న వాలంటరీలకు కిట్స్ పంపిణీ చేశారు. ఎపిఎం సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఎంఇఒ డి.సాయిప్రసాద్ ఉల్లాస్ కిట్స్ ను అందజేశారు. ఈసందర్భంగా ఎంఇఒ మాట్లా డుతూ సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసనపై అవగాహన ఉండేలా ఈపథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. గ్రామాల్లో ఉల్లా స్ వాలంటీర్లు విధిగా బోధిం చాలన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. ఈకార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కు



**వింజమూరు, జనవరి25,ప్రభాతవార్త:** ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కు అని డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వింజమూరులోని పాతబస్టాండ్ సెంటర్ నుండి పలు పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఉన్న సమయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రారంభించారని గతంలో 21సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే ఓటు ఉండేదని ప్రస్తుతం 1995నుండి 18సంవత్సరాల వయసును నిర్ధారించి అధిక సంఖ్యలో ఓటు నమోదు చేశారన్నారు. మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఈ ఓటు హక్కు పనిచేస్తుందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బుల్లెట్‌కంటే బలమైనది బ్యాలెట్ అన్నారు. ప్రతి ఒక్కరూ మార్పు కోరుకుంటే సరిపోదని ఎన్నికల సమయంలో ఓటు వేసి ఆమార్పును చూడాలన్నారు. ఓటులేని మనిషి రక్షణ లేని మనిషితో సమానమన్నారు. బలమైన దేశాన్ని సృష్టించేది ఓటు అన్నారు. ఓటుకు ప్రపంచాన్ని మార్చే శక్తి ఉందన్నారు. నిజాయితీగా ఓటు వేయండి - ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అన్నారు. ప్రజాస్వామ్యంలో అతి పెద్ద పండుగ జాతీయ ఓటర్ల దినోత్సవమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ఇమ్రాన్, విఆర్ఓలు బాబురావ్, శిరీష, రమణయ్య, రవితేజ, సచివాలయ సిబ్బంది నారాయణ, నాగిరెడ్డి, మహిళా పోలీసులు , కంప్యూటర్ ఆపరేటర్లు వరలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది , సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కండలేరులో 55.160 టీయంసీల నిటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),జనవరి25ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 55,160 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికా రులు తెలిపారు. ఇందులో సోమశిల .కండలేరు వరద కాలువ ద్వారా 180 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 725 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కుల చొప్పున మొత్తం 995 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## లుంబిని విద్యార్ధులను అభినందించిన సిఐ గంగాదం

**చేజర్ల జనవరి 25 ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజకర్గం స్థాయిలో ఎంఎంటిఎస్ ఈ పరీక్షలలో లుంబిని పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటడంతో ఆత్మకూరు సి.ఐ గంగాదర్ విద్యార్ధులను అభినందించారు. ఈ సందర్బంగా ఎంఎంటిఎస్‌సి పరీక్షలలో పదిలోపు ర్యాంకులు సాధించారు. లుంబిని పాఠశాల విద్యార్థులు కె.వర్షిని,పి.ప్రణతి,ప్రతిభ చాటడంతో పాఠశాల కరస్పాండెంట్ బి.రమేష్ విద్యార్ధులను ఉపాధ్యాయులను అభినందించారు.

## కోవూరు ఎన్‌టిఎస్ ఆధునీకరణ

### ఈనెల 27న విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బుచ్చి జనవరి 25 ప్రభాతవార్త :** ఈనెల 27 వ తేది సోమవారం 132 కెవి ఎన్‌టిఎస్ నందు ఆదునీకరణ పనులు జరుగుతున్నందువల్ల ఉదయం 7 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకు 132 కెవి ఎన్‌టిఎస్ షట్‌డౌన్ చేయడం జరుగుతుందని కోవూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రమేష్ చౌదరి తెలిపినట్లు బుచ్చి ఏడి సతీష్ తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం పట్టణం మరియు మండలం పరిధిలోని గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా లైటింగ్ సప్లై ఇవ్వబడుతుందని అన్నారు. వ్యవసాయ వినియోగదారులకు 3 ఫేస్ సప్లై ఉదయం నుండి 7 గంటల వరకు ,మిగిలిన సప్లై రాత్రి 10 గంటల నుండి 12 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. బుచ్చి సబ్‌స్టేషన్,పురంధరపురం సబ్‌స్టేషన్, దామరమడుగు సబ్‌స్టేషన్, రేబాల సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ వినియోదారులుపై 3 ఫేస్ సరఫరా సమయాలలో మార్పుని గమనించగలరని ఆయన తెలియజేశారు.

